RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 127 పేజీలు: 08 మంగళవారం21అక్టోబర్2025




## కానిస్టేబుల్ కుటుంబానికి
# రూ.కోటి ఇస్తాం

ప్రజా గొంతుక డెస్క్ నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య చేసిన నిందితుడు రియాజ్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేయడంపై తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు.రియాజ్ తప్పించుకుని పారిపోతూ పోలీసులపై దాడికి తెగబడ్డాడని శివధర్ రెడ్డి అన్నారు.రియాజ్‌ను పట్టుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేశారని, వారి దగ్గరున్న వెపన్‌ను లాక్కున్న రియాజ్ కాల్పులకి ప్రయత్నించాడని అన్నారు. దీంతో పోలీసులు ఎదురుకార్పులు చేశారని అన్నారు. పోలీసు జరిపిన ఎదురుకాల్పుల్లో రియాజ్ చనిపోయాడని డీజీపీ నిర్ధారించారు.కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం ప్రకటించారు. ప్రమోద్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. ప్రమోద్ పదవీ విరమణ వరకు వచ్చే శాలరీని కూడా ఆయన కుటుంబానికి అందిస్తామని అన్నారు. 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేయిస్తామని తెలిపారు.



# నౌకాదళంతో మోడీ
# దీపావళి వేడుకలు

ప్రజా గొంతుక డెస్క్ గోవాలోని కార్వార్ తీరంలో ఐఎన్ఎస్ విక్రాంత్ దగ్గర సాయుధ దళాల సిబ్బందితో కలిసి మోడీ దీపావళి వేడుకలు జరుపుకున్నారు. మోడీ మాట్లాడుతూ.. సముద్ర జలాలపై పడే సూర్యకాంతులు.. దీపావళి వెలిగించే దీపాలలాంటివి అన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో దీపావళి జరుపుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. "ఐఎన్ఎస్ విక్రాంత్ పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు మిగిల్చింది. పాకిస్థాన్‌ను మోకాళ్లపై కూర్చొబెట్టింది. పాక్ నౌకలు అడుగు ముందుకు వేయాలంటే భయపడిపోయాయి.. ఐఎన్ఎస్ విక్రాంత్ ఆత్మనిర్భర్ భారత్, మేడిన్ ఇండియాకు ప్రతీక. బ్రహ్మోస్, ఆకాశ్ మిస్సైళ్లు తమ సత్తా ఏంటో చూపించాయి." అని మోడీ పేర్కొన్నారు.



# సాధారణ భక్తుడిలా
# టీటీడీ చైర్మన్

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు అమరావతి వెంకటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సాధారణ భక్తుడిలా ఆలయానికి చేరుకున్న ఆయన, అక్కడి నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించి పలు లోపాలను గుర్తించారు. ఆలయ సిబ్బంది పనితీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ, "ఈరోజు వెంకటపాలెం ఆలయాన్ని ఆకస్మికంగా సందర్శించాను. సాధారణ భక్తుడిలా దర్శనానికి వెళ్లినప్పుడు ఆలయ నిర్వహణలో కొన్ని నిర్లక్ష్యాలు నా దృష్టికి వచ్చాయి" అని తెలిపారు. స్వామివారి అలంకరణ మొదలుకొని సిబ్బంది ప్రవర్తన వరకు అనేక విషయాల్లో అలసత్వం కనిపించడం తనను ఎంతో బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పేదల బతుకులు కూలుస్తారా?

ప్రజా గొంతుక డెస్క్ బడా పారిశ్రామికవేత్తల కోసం పేదల బతుకులు కూలుస్తారా? అని ప్రశ్నించారు. హైడ్రాలో పొంగులేటి ఇల్లు కనిపించడం లేదా? రేవంత్ రెడ్డి తమ్ముని ఇల్లు కనిపించడం లేదా? పేదోళ్ల ఇళ్లు మాత్రమే కనిపిస్తున్నాయా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు కటింగ్ మాస్టర్ అని ప్రకటించారు. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు రిబ్బన్ కట్ చేసుకుంటూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఒక్క ఇటుక అయినా పేర్చాడా? అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.



# ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎం లు

ప్రజా గొంతుక డెస్క్ గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో 'హెల్త్ ఏటీఎం'లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కారు యోచిస్తోంది.హెల్త్ ఏటీఎంలు అత్యంత ఆధునికమైన ఇంటిగ్రేటెడ్ వైద్య పరికరాలతో పనిచేస్తాయని చెబుతున్నారు. ఇవి మనిషి ముఖ్యమైన ఆరోగ్య సమస్యలను వెంటనే గుర్తిస్తాయి. శరీరాన్ని స్కాన్ చేసి, శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు (బీపీ), బరువు, ఎత్తు, బీఎంఐ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి వంటి అన్నింటిని తక్షణమే కొలుస్తాయి. అంతేకాకుండా రోగ నిర్ధారణ పరీక్షలైన రక్తంలో గ్లూకోజ్ (షుగర్), ఈసీజీ, కొలెస్ట్రాల్, యూరిన్ టెస్టులతో పాటు, డెంగ్యూ, మలేరియా, హెచ్ఐవీ వంటి వ్యాధులకు సంబంధించిన రాపిడ్ టెస్టులు కూడా వెంటనే చేస్తాయి. మొత్తంగా132 రకాల పరీక్షల ఫలితాలను నిమిషాల్లోనే అందిస్తాయి. రోగి ఆరోగ్య రికార్డు డిజిటల్గా తయారై, సురక్షితంగా నిల్వ చేయడానికి ఆస్కారం ఉంది. దీనివల్ల భవిష్యత్తులో ఆన్లైన్లో ఎప్పుడైనా వారి ఆరోగ్య వివరాలను పొందడానికి వీలు కలుగుతుంది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం21అక్టోబర్2025

# ముందు నీ కుటుంబాన్ని చక్కదిద్దుకో .. మాకు నీతులు తర్వాత చెప్పొచ్చు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తీసుకొచ్చాడు.. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి అంటూ హరీష్ రావు మాట్లాడిన మాటలకు డిసిసి ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య కౌంటర్ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పండుగపూట కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద పడి హరీష్ రావు ఏడుస్తున్నడు.. ఇంట్లో కూర్చోలేక నోటికొచ్చినట్లు వాగుతున్నడు అని డిసిసి ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని పిచ్చి మాటలు మాట్లాడుతున్నామని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటం చూసి హరీష్ రావు ఓర్వలేకపోతున్నాడని సీరియస్ అయ్యారు. పదేళ్లలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో, బీఆర్ఎస్ నాయకులు ఎంత విచ్చలవిడిగా వ్యవహరించారో అందరికీ తెలుసని అన్నారు. నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య అత్యంత దురదృష్టకరమని చెప్పారు. దొంగను పట్టుకునే క్రమంలో ప్రమోద్ వీరమరణం చెందాడని అన్నారు. ఈ ఘటనను కూడా హరీష్ రావు రాజకీయాలకు ఉపయోగించుకోవడం నీచమని విమర్శించారు. "ఇరవై నాలుగు గంటల్లో హంతకుడిని పట్టుకున్నాం.. తెలంగాణ పోలీస్‌ల సమర్థతకు ఇది నిదర్శనం.. ఇకనైనా హరీష్ రావు జాగ్రత్తగా ఉండాలి.. ప్రతిదీ రాజకీయం చేయడం మంచిది కాదు.. కేబినెట్‌లో మంత్రుల కొట్టుకున్నారని హరీష్ రావు అసత్య ప్రచారం చేస్తున్నాడు.. కల్వకుంట్ల కుటుంబం రోజూ తన్నుకుంటూనే ఉంది.. ఈ విషయం అందరికీ తెలుసు.. కవిత కొట్టిన దెబ్బకు హరీష్ రావు మైండ్ బ్లాంక్ అయింది.. కవిత చేపట్టబోయే యాత్రలో హరీష్ రావు బాగోతం బట్టబయలు కాబోతుంది.. హరీష్ రావుకు దమ్ముంటే ముందు కుటుంబ, పార్టీని చక్కదిద్దుకోవాలి.. తర్వాత నీతులు ఎవరికైనా చెప్పొచ్చు" అని డిసిసి ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య హితవు పలికారు.



# దుండగులను కఠినంగా శిక్షించాలి : విశ్వ హిందూ పరిషత్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూరు మండలంలోని బాణాల గ్రామంలో హిందూ భక్తుల మనోభావాలను కించపరిచే ఘటన చోటుచేసుకుంది. ఇటీవలే శివాలయం గోపురాన్ని పెకిలించిన దుండగులు, వారంలోపే ఆలయ ప్రాంగణంలో ఉన్న మహాగణపతి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనపై విశ్వ హిందూ పరిషత్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ "ఇలాంటి దుశ్చర్యలు కేవలం బాణాల గ్రామ హిందూ భక్తులకే కాకుండా యావత్ హైందవ సమాజానికే తీరని బాధను కలిగిస్తున్నాయి. ఇది భక్తి విశ్వాసాలపై దాడి. ప్రభుత్వం, పోలీస్ శాఖలు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దుండగులను కఠినంగా శిక్షించాలి," అని డిమాండ్ చేశారు.ప్రభుత్వం పురాతన దేవాలయాలు, దేవీ దేవతల విగ్రహాలు, ప్రాచీన శిల్ప సంపద రక్షణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ నాయకులు గోపాల్, తేజస్విని, సాయిబాబా, శంతన్, శివచంద్ర, శివాజీ, నరేష్, రమేష్, శివమాల ధారకులు, అయ్యప్ప స్వామి మాలధారకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు, భక్తులు, దేవాలయ కమిటీలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జెబి ఇన్ఫ్రా

# జరనల్ మేనేజర్ వి.నరేష్ యాదవ్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- తెలుగు రాష్ట్ర ప్రజలందరికి,జెబి ఇన్ఫ్రా కుటుంబ సభ్యులకు జీవితాల్లో ఈ దీపావళి పండుగ వెలుగులు నింపాలని, టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల పెద్దలు జాగ్రత్త వహించాలని కోరుతూ తెలుగు రాష్ట్రా ప్రజలందరికీ జెబి ఇన్ఫ్రా జరనల్ మేనేజర్ వి.నరేష్ యాదవ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమావాస్యనాటి కారు చీకటిని తొలగించడానికి, దీపాలతో వెలుగును నింపడం ఈ పండుగ సంప్రదాయమని ఆయన పేర్కొన్నారు.

# మద్దూరు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. "మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:20:: మద్దూరు న్యూస్: వయోభేదాలు మరచి చిన్నా పెద్దలందరూ ఆనందంగా జరుపుకునే పవిత్రమైన పండుగ మరియు ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే వేడుక ఈ దీపావళి పండుగ అని, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం అన్నారు. మరియు మండల ప్రజలందరికి దీపావళి వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ప్రజలందరీ జీవితాల్లో కష్టాలనే కారు చీకట్లు తోలిగిపోవాలని, ప్రతి ఇంటా శాంతి సౌఖ్యం సంపూర్ణంగా నిండాలని, ప్రతి ఒక్కరి జీవితం సుఖ,సంతోషాలతో




దేదీప్యమానంగా వెలిగిపోవాలని వారు కోరారు. మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ వెలుగును పంచే దీపావళి పండుగను మండల ప్రజలందరు సుఖ,సంతోషాలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ముఖ్యంగా బాణాసంచా విషయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీపం వెలుగు చీకటిని పారద్రోలినట్టు ఈ దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

# "జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:20:: మద్దూరు(దూల్మిట్ట) న్యూస్:దీపం జ్యోతిః పరంబ్రహ్మా దీపం సర్వతమోపహమ్, దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే. పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్రమైన రోజు ఈ దీపావళి అని జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. వారు మాట్లాడుతు, లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీ కృష్ణ,సత్యభామ కలిసి వధించిన రోజు ఇదని, దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ ఈ దీపావళి అని, మనలో సరికొత్త ఉత్సాహానికి స్ఫూర్తినిస్తూ వెలుగును పంచే ఈ దీపావళి పండుగ రోజున సరైన జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆనంద ఉత్సవాలతో దీపావళి



వేడుకలను జరుపుకోవాలని మండల ప్రజలను మనసారా కోరుకుంటున్నానని, దూల్మిట్ట మండల ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి చీకట్లను పారద్రోలి మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆ కొమురవెల్లి మల్లన్న స్వామి దేవుడిని వారు కోరుకుంటున్నట్లు తెలిపారు.



# దీపావళి శుభాకాంక్షలు సంధి మల్లారెడ్డి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 20 ప్రజా గొంతుక న్యూస్పెగడపల్లి మండల ప్రజలకు అధికారులకు నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ"మీ జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, వెలుగు పండుగ అందరికీ సుఖశాంతులను తీసుకురావాలని వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చి, నూనే దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని మల్లారెడ్డి సూచించారు దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


# 42% రిజర్వేషన్ ల కొరకు బీసీ బిడ్డలను రోడ్లపై ధర్నాలు చేసేలా చెయ్యడం చాలా బాధాకరం- కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొక్కుల నరేష్



మంచిర్యాల జిల్లా భీమారం మండలం ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:18వ తేది నాడు జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర బీసీ బందు లో భాగంగా భీమారం మండల బీసీ నాయకులు బీసీ ప్రజలు ఆధ్వర్యంలో ర్యాలీ విజయవంతం కావడం జరిగిందని,కానీ 56% ఉన్న బీసీ జనాభా తెలంగాణ రాష్ట్రము లో 42% రిజర్వేషన్ ల కొరకు బీసీ బిడ్డలు రోడ్లపై తిరగడం ధర్నా లు చెయ్యడం చాలా బాధాకరమని అదేవిదంగా బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో అధికారం ఉన్నప్పటికి ఎన్నడుకూడా బీసీ లను పట్టించుకొని ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం గా పేరు పొందిన కాంగ్రెస్ పార్టీ గత కొద్ది రోజులలోనే అసెంబ్లీలో బీసీ బిల్లు ని ప్రవేశ పెట్టి , గవర్నర్ వద్దకి ఫైల్ ని పంపించింది, ఆ బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడం వెనక బీజేపీ వాళ్ల కుట్రలు, బీసీ లపై ఉన్న ప్రేమ, చిత్తశుద్ధి ని తెలుపుతున్నాయి.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 42% రిజర్వేషన్ ను సాధించాలని చలో ఢిల్లీ బీసీ మహాదర్నా కార్యక్రమం ని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద పూర్తి మద్దత్తు తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఇటీవల విడుదల చేసిన ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ని కాంగ్రెస్ ప్రభుత్వం 42 % రిజర్వేషన్ ప్రకారం ప్రకటించి బీసీ లకు ఎన్నికల్లో అవకాశం కల్పించిందని, దానిని వ్యతిరేకిస్తూ అగ్రకుల నాయకులు హై కోర్టు లో పిటిషన్ దాఖలు చేసి ఎన్నికలు రద్దు చేశారు.ఇకనైనా బీసీ బిడ్డలు అందరూ అగ్రకులాల ఆధిపత్యం తో జరుగుతున్న మోసాలను గుర్తించి గ్రామ గ్రామనా అవగాహన కార్యక్రమం లని నిర్వహించాలని కుల సంఘాల పెద్దలను కోరుతున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు పూర్తి స్థాయి పెద్ద పీట వేస్తూ ఇచ్చినమాటకి కట్టుబడి ఉంది అని తెలిపారు.

# గొల్లపల్లి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు నిశాంత్ రెడ్డి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 20 ప్రజా గొంతుక న్యూస్ దీపావళి పర్వదినాన్ని గొల్లపల్లి మండలంలోని అదికారులు నాయకులు ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం దీపావళి పండగను



పురస్కరించుకొని నిశాంత్ రెడ్డి మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని.అలాగే బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తత వహిస్తూ,దీపావళి రోజున లక్ష్మీ పూజ చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని తెలియజేశారు.




# ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా అక్టోబర్ 20 ప్రజా గొంతుక న్యూస్దీపావళి పర్వదినం సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ధర్మపురి ప్రజలకు శుభవార్తను అందించారు."ఈరోజే ధర్మపురి ప్రజల నిజమైన దీపావళి పండుగ. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిగ్రీ కళాశాల మంజూరు కావడం ధర్మపురి యువతకు కొత్త భవిష్యత్తు దిశ చూపుతుంది. ఇకపై ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వలస అవసరం ఉండదు" అని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి, ధర్మపురి ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టాలు తెలిసిన వాడిని కాబట్టి విద్య, ఉపాధి రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం.ధర్మారం మండలంలో ఐటీఐ కళాశాల నిర్మాణానికి భూమిపూజ ఇప్పటికే నిర్వహించాం.నేరేళ్ల గ్రామం వద్ద సుమారు 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టబోతున్నాం.ఎందరో మేధావులు, కవులు, వేదపండితులను తీర్చిదిద్దిన శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాలను పునఃప్రారంభించాం .అదనంగా, ధర్మపురి ప్రాంత యువతను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి యూత్ ట్రైనింగ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, ఇ-క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారుఎల్లంపల్లి ప్రాజెక్టు భూసేకరణ బాధితులకు సుమారు 17 కోట్ల పరిహారం ఇప్పటివరకు అందజేశామని మంత్రి తెలిపారు."గత పదేళ్లలో అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేదు. కానీ మా ప్రభుత్వం మాత్రం ప్రజల ఆశలు నెరవేర్చే పరిపాలనకు కట్టుబడి ఉంది. సంక్షేమమే మా ధ్యేయం" అని అన్నారు.సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ మూడుప్రధాన స్తంభాలు. ప్రజలకు వాస్తవ మార్పు కనిపించేటట్లు కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ మండల ప్రతినిధి అంతోటిరవిప్రసాద్

బోనకల్ ఫ్లై ఓవర్ డౌన్లోడ్ రోడ్డు ప్రమాదం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు ఒక వ్యక్తికి వత్సవాయి మరొక వ్యక్తి రాయనపాడు గాయపడిన వ్యక్తులను 108 అంబులెన్స్ లో హాస్పటల్ కి తరలించారుహిందు బంధువులందరికి దీపావళి శుభాకాంక్షలు.'మద్దూరు మండల బిజెపి పార్టీ నాయకుడు మేక సుదర్మ"(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:20:: మద్దూరు న్యూస్::హిందూ బంధువులందరికి భారతీయ జనతా పార్టీ మద్దూరు మండల నాయకుడు మేక సుదర్మ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చీకటి పై వెలుగు, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు. నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలు ఓడించారని తెలియజేశారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, వారి ఆశయాలని రేకెత్తించాయని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు హిందూ బంధువులందరు సుఖ సంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా పండుగ వేడుకలను జరుపుకోవాలని కోరారు. పిల్లలు, పటాకులు కాల్చేటప్పుడు పెద్దలు అందుబాటులో ఉండి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే పటాకుల వినియోగం తగ్గించి, పర్యావరణ హిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు.



## రైతుల సొంత డబ్బులతో పాలెం ప్రాజెక్ట్ పంట కాలువ పూడికతీత

వెంకటాపురం అక్టోబర్ (20) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగుజిల్లా,వెంకటాపురం మండలం, రాచపల్లి, మల్లాపురం గ్రామాల పరిసరాల్లోని పాలెం ప్రాజెక్టు కుమ్మరి కుంట వద్ద నుండి పిల్ల కాలువ పూడి పోవడంతో, ఆయకట్టు చివరి వరకు సాగు నీరు అందక వందలాది ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి. కాలువలో గుర్రపు డెక్కలు, పిచ్చి చెట్లు విస్తరించి నీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు పాలెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకు మొర పెట్టుకున్నా స్పందన లేకపోవడంతో రైతులు స్వయంగా ముందుకొచ్చి శ్రమదానంతో కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు. కుమ్మరి కుంట నుండి కోయబెస్త గూడం వరకు జెసిబిని అద్దెకు తీసుకుని గంటకు రూ.1,500 చెల్లిస్తూ పూడికతీత పనులు కొనసాగిస్తున్నారు. ఎకరం, రెండెకరాలు మాత్రమే ఉన్న పేద రైతులు చందాలు వేసుకొని సుమారు రూ.20 వేల వరకు సేకరించి ఈ పనులు చేపట్టారు. మా పంటలు దెబ్బతింటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, కాలువకు గండ్లు పడి నీరు వృథాగా గోదావరిలోకి వెళ్తాందని, నిధులు లేవనే పేరుతో తప్పించుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కాలువ నుండి కుమ్మరి కుంట, ఉప్పేడు, వీరాపురం వరకు పూడిక తీత తీవ్రంగా ఉందని రైతులు తెలిపారు. పాలెం ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యంపై గిరిజన, గిరిజనేతర రైతులు మండిపడుతూ "ప్రభుత్వ నిధులు లేవన్న పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్న ఇంజనీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. రైతులకు సాగునీరు అందే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ మండల ప్రతినిధి అంతోటిరవిప్రసాద్

బోనకల్ ఫ్లై ఓవర్ డౌన్లోడ్ రోడ్డు ప్రమాదం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు ఒక వ్యక్తికి వత్సవాయి మరొక వ్యక్తి రాయనపాడు గాయపడిన వ్యక్తులను 108 అంబులెన్స్ లో హాస్పటల్ కి తరలించారు

## ప్రముఖులకుదీపావళిశుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు.



మనోహరాబాద్ 20అక్టోబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల బీజేపీ నాయకులు దీపావళి సందర్భంగా ప్రముఖులను వారి స్వగృహమున కలసి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్టాస్ మల్లేష్ గౌడ్ లను మండల బీజేపీ నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,బాషబోయిన చంద్ర శేఖర్ ముదిరాజ్,బొల్లబోయిన ఎల్లేష్ యాదవ్,రాజు ముదిరాజ్ లు కలసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దీపావళి అందరి జీవితాల్లో వెలుగును నింపాలని,సుఖ సంతోషాలతో ప్రజలందరూ జీవించాలని అమ్మవారిని కోరినట్లు వారు తెలిపారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా.



గుండ్లపల్లి గ్రామ నివాసి చిట్టబోయిన మహేందర్ యాదవ్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 20:మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామనికి చెందిన ప్రజాదరణ పొందిన యువ నాయకుడు శ్రీ చిట్ట బోయినా మహేందర్ యాదవు గ్రామంలో పార్టీలకు అతీతంగా అన్ని,వర్గాల ప్రజలకు అన్ని, రకాల సేవలు అందిస్తున్నారు. వారు అందరిల కాకుండా తన సొంత డబ్బుతో పేద వారికి సహాయం అందిస్తారు. అవసరమైన సమయంలో దేవాలయాలకు గాని,ప్రజలకు సేవ చేయడం కోసం ఎంతో ముందు కోస్తారు గ్రామంలో సర్పంచ్ బీసీ మహిళ కావడం వలన సర్పంచ్ పదవికి అన్ని పార్టీలు గ్రామస్తులు మద్దతు తెలుపుతూ నీవు సర్పంచ్ చెయ్యలని మహేందర్ పై గ్రామస్తులు వత్తిడి తెస్తున్నారు. దానికి తోడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరి పిల్లల పరిమితి ఎత్తి వేయడంతో మహేందర్ ముందుకు రావడం మంచి అవకాశం అని గ్రామస్థాయి నాయకులు అంటున్నారు.దానికి గ్రామస్తుల సహకారం ఉంటే సర్పంచ్ కు పోటీ చేసే అవకాశం ఉంటుంది.అని మహేందర్ అన్నారు.

## ఆదిత్యను పరమార్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





అనారోగ్యంతో బాధపడుతున్న ఆదిత్యను కలసి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్సీషాద్‌నగర్. ప్రజా గొంతుక షాద్‌నగర్ పట్టణం ఈశ్వర్ కాలనీలో నివసిస్తున్న ఆదిత్య ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సోమవారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి పరమార్శించారు. ఆదిత్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైన సంపద. ఆదిత్య త్వరగా ఆరోగ్యవంతుడై సాధారణ జీవితానికి తిరిగి రావాలని కోరుకుంటున్నాను. ఎటువంటి సహాయం అవసరమైనా నా వంతు సాయం అందిస్తాను," అని తెలిపారు.ఆదిత్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఆయన మానసిక బలం, ఆత్మవిశ్వాసం కోలుకోవడంలో ముఖ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, యువ నాయకులు దినేష్ సాగర్, ఉపేందర్ గౌడ్, భాస్కర్, శంకర్ బాబు, నరేష్ మిత్ర, మల్లేష్ పి.ఎన్.ఆర్., ప్రణయ్, హరి, శివశంకర్ గౌడ్, ఉదయ్ గౌడ్, అభిలాష్ గౌడ్, దీపక్, భాస్కర్ తదితరులు పాల్గొని ఆదిత్యను పరమార్శించారు.

## జేబీ ఇన్ఫ్రా ప్రధాన కార్యాలయంలో లక్ష్మీ పూజ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- పెద్ద అంబర్‌పేట్‌లోని జేబీ ఇన్ఫ్రా ప్రధాన కార్యాలయంలో దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జేబీ ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ వి.నరేష్ యాదవ్ పాల్గొన్నారు. పూజ అనంతరం నరేష్ యాదవ్ ఉద్యోగులకు, కస్టమర్లకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మర్రిగూడ మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.



ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలే మల్లయ్య: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య మర్రిగూడ మండల ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ సత్యభామ కలిసి వధించిన రోజు దీపావళి అంటే చీకట్లను పారద్రోలి వెలుగు తీసుకువచ్చే పండుగ దీపావళి రోజు , శబ్ద కాలుష్యం తక్కువ ఉత్పత్తి చేసి టపాసులు కాల్చి నూనె దీపాలు వెలిగించి పండుగ సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని కోరారు.జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆనంద ఉత్స వా లతో దీపావళి వేడుకలను జరుపుకోవాలని మర్రిగూడ మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ తరపున దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మద్దూరులో బిజెపి నూతన కార్యాలయం ప్రారంభం.




(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:20:: మద్దూరు న్యూస్:: ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని అందుకొరకై బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరిగిందంటూ బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మోకు ఉదయ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా వారు మద్దూరు మండల ప్రజలకు బిజెపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తల తరపున దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినాన్ని మండలంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. సోమవారం దీపావళి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలో బిజెపి పార్టీ నూతన కార్యాలయాన్ని గ్రామ అర్చకులు పానుగంటి తిరుపతి పూజలు చేయగా ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన మండల కేంద్రంలో ఎగిరేది బిజెపి జెండా మాత్రమే అని, బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను పల్లె పల్లెకు గడపగడపకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఊట్ల రాంచంద్రారెడ్డి, కుంభం రవీందర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైస బాలకృష్ణ ముదిరాజ్, చింతల రాజు, బండి శ్రీహరి, కొండా నాగమణి, సిరిమల్లె సురేష్, బచ్చుల హరీష్, అల్దా శ్రీకాంత్, బొల్లు రాజు, ఇరుమాళ్ళ రాజు, ఊట్ల కొండల్ రెడ్డి, మానుపటి సిద్దులు, ఇర్రి కమలాకర్ రెడ్డి, కొడిదెల రాజు, నారదాసు సందీప్, సాయి, చిలుపురి విష్ణువర్ధన్ రెడ్డి, బంటు కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం21అక్టోబర్2025

# త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చే వరకు పోరాటం ఆగదు!




రైతుల హక్కుల కోసం సిపిఎం పోరాటానికి సిద్ధం %-% డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు హెచ్చరికకేశంపేట, అక్టోబర్ 20(ప్రజా గొంతుక) త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంట్‌ను పాత పద్ధతి ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. సోమవారం నాడు కేశంపేట మండలం నిడదవెల్లి తొమ్మిది రేకుల గ్రామ భూ నిర్వాసితులతో సమావేశమై ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ కాలంలో పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు పనులు చేపడితే రైతులకు ఎలాంటి నష్టం జరగదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కొత్త అలైన్‌మెంట్ తీసుకొచ్చి చిన్న, సన్నకారు రైతులను నష్టపరిచే ప్రయత్నం చేస్తోందని రాజు తీవ్రంగా మండిపడ్డారు."రైతులను దోపిడీ చేయాలనే కుట్రలను తిప్పికొట్టేందుకు రైతులు ఐక్యంగా ముందుకు రావాలి. త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ పాత మార్గంలోనే చేయాలి. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు, రైతు ఆందోళనలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాస్, కానుగుల వెంకటయ్య, భూ నిర్వాసితులు భీమయ్య, మల్లేష్, జంగయ్య, రంగయ్య, అంజిరెడ్డి, బోడ మల్లేష్, కటికి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీషాద్‌నగర్. ప్రజా గొంతుకక్రీడారంగ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. పట్టణంలోని పటేల్ రోడ్ మసీదు ఆవరణలో సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో వాలీబాల్ ఆర్చివ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, రెండు జట్ల మధ్య జరిగిన పోటీలో తొలి బంతి విసరడం ద్వారా టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలను పెంపొందిస్తాయి. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో గొప్ప పాఠాలు నేర్చుకోవచ్చు," అని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి రూ.2.7 కోట్ల వ్యయంతో ఆధునిక స్టేడియం నిర్మాణం చేపడతామని, ప్రస్తుత వాలీబాల్ టోర్నమెంట్‌కు రూ.5%-%6 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామస్థాయి పోటీలు, క్రీడా మైదానాల అభివృద్ధి ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తామని, క్రీడలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యానికి, ఐక్యతకు బాటలు వేస్తాయి. రేపటి దేశ భవిష్యత్తు క్రీడల్లో రాణించే యువత చేతుల్లోనే ఉంది,అని అన్నారు.మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా మాట్లాడుతూ క్రీడలకు ఇలాంటి ప్రోత్సాహం అందించడం శుభ సూచకమని, యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సమాజం కలిసి క్రీడలకు మరింత ఊతమివ్వాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ వాలీబాల్ కిట్లు, నెట్‌లు, క్రీడా సామగ్రిని జట్లకు అందజేశారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు.సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, అబ్దుల్ కలీం, సంజీవ్ రెడ్డి, కృష్ణ, సయ్యద్ వాసిఫ్ అలీ, సయ్యద్ వుజేఫా, మహ్మద్ ఉస్మాన్, సయ్యద్ సద్దాం, ఎం. నజీర్, ఇస్మాయిల్, వర్షిత్ రెడ్డి, వడగంటి విజయ్, శరత్ రాథోడ్, ఏతేశ్యాం, శ్రీశైలం యాదవ్, అర్బజ్, ఫర్హాన్, ఖాబిర్, షేక్ ఫయాజ్, బస్వాం, మాధవల్, మహేష్, శేఖర్, లక్ష్మణ్, అశోక్, జయ్ ప్రకాష్, అసద్ బాయ్, ముబారక్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్న మైనంపల్లి

మనోహరాబాద్ 20అక్టోబర్(ప్రజా గొంతుక) దీపావళి పండుగను పురస్కరించుకొని మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దర్శించుకున్నారు.వారిని ఆలయ పూజారి సాదరంగా ఆహ్వానించి శివునికి ప్రత్యేక పూజలు,అర్చన,హెూమం,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు,సంపదలు,సౌభాగ్యాలు,విజయాలు కలగాలని,దివ్వెల వెలుగులలో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జావేద్ పాషా,మనోహరాబాద్ మండల అధ్యక్షులు జూపల్లి మల్లా రెడ్డి,కాళ్ళకల్ గ్రామాధ్యక్షులు జొన్నోజి రంగాచారి,నాగరాజు గౌడ్,దండు రమేష్, పార్టీ నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుత్రుడికి "శంకరుడి" ఆశీస్సులు

శంషాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న రాజేష్ నాయక్‌కు ఘన సన్మానం భీమారం గ్రామ తాండాకు గిరిజన గౌరవం ౹ కృషి ఉంటే కలలూ సాకారం అవుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంసషాద్‌నగర్. ప్రజా గొంతుక ఫరూక్‌నగర్ మండలం భీమారం గ్రామ పరిధిలోని మెల్లోని గడ్డ తాండాకు చెందిన గిరిజన విద్యార్థి పాత్లవత్ రాజేష్ నాయక్ తన కృషితో ప్రభుత్వంలో వరుసగా రెండు శాఖల్లో ఉద్యోగాలు సాధించి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానించారు.దీపావళి పర్వదినాన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శంకర్ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన రాజేష్ నాయక్, సరస్వతి పుత్రుడని చెప్పాలి. కష్టపడితే ఏదీ అసాధ్యం కాదని నిరూపించాడు" అని ఎమ్మెల్యే శంకర్ ప్రశంసించారు.రాజేష్ నాయక్ మొదట రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా, అనంతరం మున్సిపల్ శాఖలో కమిషనర్‌గా నియామకం పొందడం విశేషమని ఆయన అన్నారు.జెడ్పిహెచ్ఎస్ ఉడిత్యల్ పాఠశాలలో చదువుకున్న రాజేష్, షాద్‌నగర్ విజేత జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, జేబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. తల్లిదండ్రులు బలరామ్, చిన్నమ్మ వ్యవసాయంతో జీవనం సాగిస్తూ కొడుకును ఉన్నత స్థాయికి తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.రాజేష్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గ్రూప్ పరీక్షల్లో,గ్రూప్%-%1: 240 ర్యాంక్,గ్రూప్%-%2: 185 ర్యాంక్ గ్రూప్%-%3: 314 ర్యాంక్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, బాబర్ ఖాన్, బస్వామప్ప, పూజారి లక్ష్మయ్య, గిరిబాబు, కానుగంటి శేఖర్, రతన్, పూజారి సత్యం, కనుగుల సత్యం, పూజారి రఘు, కుమ్మరి నగేష్, అంగోత్ రాజు, పిట్టల యాదయ్య, తాళ్ల నర్సిములు గౌడ్, గజేందర్ నాయక్, గోపాల్ నాయక్, రమేష్ నాయక్, మేగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారం గ్రామంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు హల్చల్:



ప్రజా గొంతుక వర్ధన్నపేట వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల అధిక సంఖ్యలో రాత్రి పూట రవాణా కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారు. ఇసుక ట్రాక్టర్లు వేగంగా పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ వరుసగా వందల సంఖ్యలో గ్రామం మీదగా వెళ్ళుతున్న కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండటంతో పాటు జనాలు రోడ్డు దాటడంలో భయపడుతూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు పై ట్రాక్టర్లు నిలిచివుండటం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం మరియు అధికారులు అక్రమ ఇసుక రవాణాదారులపై చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఇబ్బందులు సుదీర్ఘంగా కొనసాగుతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి, విద్యార్థుల భద్రతకు ఇసుక ట్రాక్టర్లు హానికరంగా మారిన కారణం గా గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.చెన్నారం గ్రామంలో ఈ పరిస్థితి యిలానే కొనసాగితే, భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకుంటాయని స్థానికులు బాయందోళనకు గురియావుతున్నారు అక్రమ ఇసుక రావణాదారులని అధికారులు గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలి అని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.



# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

దీపావళి పర్వదినాన సౌజన్య భేటీ ౹ శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందనలుషాద్ నగర్. ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ను షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.దీపావళి పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహా రెడ్డితో కలిసి టీపీసీసీ అధ్యక్షుడికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలపడాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ ముందంజలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాంఅని తెలిపారు.భేటీ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే శంకర్‌తో పాటు పాల్గొన్నారు.




# సిద్దిపేట జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:20:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీమంత్రి వర్యులు నిమ్మ రాజ రెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరు ఇంటిల్లిపాది భక్తి, శ్రద్ధలతో సుఖ సంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. అందరి జీవితాల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలని అన్నారు. అందరి కుటుంబాల్లో దీపావళి దివ్య కాంతులు వెలగాలని మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయు రోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజలు టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో సాంప్రదాయ బద్ధంగా పండుగను జరుపుకొని, ప్రమాదాలను నివారించాలని వారు తెలియజేశారు.

# గోదావరిలో యువరైతు గల్లంతు గాలింపు చేపట్టిన పోలీసులు




వెంకటాపురం అక్టోబర్ (20) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, ఆలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువ రైతు ఆదివారం మధ్యాహ్నం గోదారిలో గల్లంతైన సంఘటన ఆలుబాకలో కలకలం రేపింది. గ్రామస్తుల సమాచార ప్రకారం.. భాష వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి మధ్యలో ఉన్న లంకకు వెళు తుండగా లంక కింద ఉన్న మడుగులో లోతు అంచనా వేయలేక పోవడంతో మునిగిపోయాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయన బయటికి రాలేకపోయాడని, ఈ ఘటనను గమనించిన స్థాని కులు నాటుపడవల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు, సాయంత్రం వరకు భాష ఆచూకీతెలియ రాలేదు అని గ్రామస్తులు పే ర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీస్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సోమవారం మధ్యాహ్నం సమయంలో నాటు పడవల సహాయంతో సంఘటన స్థలాన్ని పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించి మృతదేహం వివరాలు ఏమైనా దొరుకుతాయని పోలీస్ బృందంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాగా గోదావరిలో గల్లం తైన పాషాకి భార్య,ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలియ వచ్చింది. ఈ దురదృష్టకర సంఘటనతో ఆలుబాక గ్రామంలో విషాదఛాయములు అలుముకున్నాయి.




# మర్రిగూడ మండల కేంద్రంలో ఇసుక తరలింపు ట్రాక్టర్ సీజ్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి గ్రామ సమీపం నుంచి సోమవారం అనుమతి లేకుండా చింతపల్లి మండలానికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి, ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్కు తరలించారు. ఎటువంటి అనుమతి లేనందుకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పేదలకు మెరుగైన వైద్యం అందాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 20) ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉంటుందని.... దాన్ని కాపాడుకునే విధంగా వైద్య అధికారులు సేవాలాందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారుపాపన్నపేట మండలంలోని పొడ్చాన్ పల్లి లోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని....దీన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య సేవల విషయం లో మెడికల్ అధికారులు బాధ్యత యుతం గా పని చేయాలన్నారు.కార్పొరేట్ ఆసుపత్రి లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి లలో అత్యాధునిక వైద్య పరికరాలు, యంత్రాలు ఉన్నాయన్నారు అందుకు తగ్గట్టు గా డాక్టర్ లు తమ విధులను నిర్వర్తించాలన్నారు .

# సీఎం చేతుల మీదుగా లైసెన్స్

## సర్వేయర్ గా పత్రాలను అందుకున్న సందీప్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ ప్రభుత్వ సర్వేయర్ లైసెన్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సర్వేయర్ నియామక పత్రాలను అందజేశారు.హసన్పర్తి మండలం చింతగట్టు గ్రామానికి చెందిన ధోమాల సందీప్ కుమార్ సీఎం చేత నియామక పత్రాలను అందుకున్నారు.










# మధిర నియోజకవర్గంలో మారనున్న రోడ్ల రూపు రేఖలు

మధిర నియోజకవర్గంలో హ్యామ్ పద్ధతిలో రోడ్ల అభివృద్ధికి. ప్రజా గుంతక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మాజీ జెడ్పిటిసి మోదుగు సుదీర్ బాబు, మాట్లాడుతూ మధిర అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో మధిర రూపురేఖలను ఉన్నత స్థాయిలో మార్చడానికి కంకణం కట్టుకుని దూర దృష్టితో పట్టు వదలని విక్రమార్కుడిలా నిధుల వరద కురిపిస్తున్నారు అభివృద్ధి అంటే మరో 20 సంవత్సరాల వరకు అడిగే అవకాశం లేకుండా చేస్తున్నాడు, విద్యా రంగంలో బోనకల్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం ఒక మచ్చుతునక, ఉపాధి రంగంలో ఇందిరా మహిళ డైరీ మహిళా సంఘాలకు ఆర్థికంగా ఎదగడం కోసం 55 వేల మందికి ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు భాగస్వామ్యం చేయడం ఒక దేశం అభివృద్ధి చెందింది అనటానికి జీవనాడు లాంటి రోడ్ల వ్యవస్థలు వేల కోట్లతో అభివృద్ధి చేయడం ప్రతి పల్లెకు లింకు రోడ్లను బీటీ రోడ్ల నిర్మాణం 1.మధిర పట్టణానికి 4 లేన్ అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణం,2.మధిర %-% ఎర్రుపాలెం రోడ్,3.రాయపట్నం వంతెన నుండి మోటమర్రి రైల్వే స్టేషన్ రోడ్,4.ఖమ్మం%-%బోనకల్ రోడ్,48.99 కోట్లు కోట్లు5.మధిర%-%తుటికుంట్ల రోడ్,50.47 కోట్లు5.జగ్గయ్యపేట%-% వైరా రోడ్,44.83 కోట్లు%శ్రీ%రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా హ్యామ్ ( హెచ్ ఏ ఎం ) హైబ్రిడ్ యాన్యుటి మోడల్ పద్ధతిలో పటిష్ఠపరుస్తూ విస్తరణ చేయనున్నారు.ఈ రోడ్ల అభివృద్ధి కోసం హ్యామ్ పద్ధతిలో నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప బోనకల్ మండల ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క కి బోనకల్ మండల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మోదుగు సుధీర్ బాబు, ఎర్రం శెట్టి సుబ్బారావు చేబ్రోలు వెంకటేశ్వర్లు పిల్లలమర్రి నాగేశ్వరావు గూడా నరసయ్య శాస్త్రి మర్సకట్ల సంజీవరావు చిలక వెంకటేశ్వర్లు కొమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండలంలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 20 ప్రజాగొంతిక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఎస్సీ కాలనీ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో క్షతగాత్రులను ఏరియా హాస్పిటల్ తరలించారు. మృతులను గొల్లపల్లి మండలంలోని గోవింద పల్లెకు చెందిన అల్లూరి రాఘవరెడ్డి వెల్గటూర్ మండలంలోని రాంనూరు కు చెందిన బీదరి శ్రీకాంత్ లు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు రాఘవరెడ్డి భార్య సుగుణకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా హాస్పిటల్ కి తరలించారు ప్రమాద స్థలాన్ని ధర్మపురి సీఐ రామ్ నరసింహా రెడ్డి పరిశీలించి ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పేరుకు మధురానగర్...
# కానీ రోడ్లకు మురుగునగరే!

మురుగు నీటిలో మునిగిపోతున్న రహదారులు %-% ఏళ్ల తరబడి పరిష్కారం లేని సమస్యపై ప్రజల ఆవేదన శంషాబాద్. ప్రజా గొంతుక శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ పేరు వినగానే మధురత గుర్తుకువస్తుంది. కానీ ఆ రోడ్లను చూస్తే మాత్రం మురికి వాసనతో తట్టుకోలేని పరిస్థితి. ఏళ్ల తరబడి మురుగు నీరు రోడ్లపై పారుతూ ప్రజలకు నానా ఇబ్బందులు తెస్తోంది.గ్యాస్ కంపెనీ ఎదురు గల్లీలో నిరంతరం మురుగు నీరు చేరిపోవడం వల్ల రహదారులు చిత్తడిగా మారి, పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దుర్వాసన, దోమల విజృంభణతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది," అని ప్రజలు వాపోయారు.రహదారులు బురదమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రోడ్డు మీద నడవడం సాహసమే. పిల్లల ఆరోగ్యం గురించి భయం వేస్తోంది," అని ఒక మహిళ తెలిపింది.కాలనీవాసులు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగు లైన్‌లను శుభ్రపరచి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.దీపాల పండుగలో ఇళ్లు వెలుగులతో మెరుస్తున్నా... మా రోడ్లు మాత్రం మురుగు నీటిలో మునిగిపోతున్నాయి," అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# హిందు బంధువులందరికిదీపావళి శుభాకాంక్షలు. గంగుల కొమురెల్లి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 20 ప్రజా గొంతుక న్యూస్ హిందూ బంధువులందరికి భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గంగుల కొమురెల్లి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చీకటి పై వెలుగు, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు. నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలు ఓడించారని తెలియజేశారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, వారి ఆశయాలని రేకెత్తించాయని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు హిందూ బంధువులందరు సుఖ సంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా పండుగ వేడుకలను జరుపుకోవాలని కోరారు. పిల్లలు, పటాకులు కాల్చేటప్పుడు పెద్దలు అందుబాటులో ఉండి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే పటాకుల వినియోగం తగ్గించి, పర్యావరణ హిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు.



# స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

## అభి ఎలక్ట్రిషన్ షాపు ప్రారంభం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయంఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల వెంకటయ్య, గుట్ట డైరెక్టర్ పెనువెల్లి వెంకన్న సూచించారు. బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో చింతల సంపత్ ఏర్పాటుచేసిన అభి ఎలక్ట్రిషన్ షాపును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ఎదగాలని, వచ్చిన కస్టమర్లకు అందుబాటులో ఉంటూ సర్వీస్ అందించాలని కోరారు. ఈ సందర్భంగా చింతల సంపత్ మాట్లాడుతూ ఈ షాపు వద్ద ఆల్ ఎలక్ట్రికల్ వస్తువులు రిపేర్ చేయబడునని, ఎలిమెంట్లు, సీట్ కవర్లు లభించునని వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిరిపాటి అరుణ్, చింతల అనిత, లక్ష్మీ, స్వరూప, సంధ్య, సత్యలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.